



బెజ్జూరు, ఆసిఫాబాద్ పోలింగ్ కేంద్రాల్లో ఓటేసేందుకు బారులు తీరిన ఓటర్లు



ప్రశాంతంగా పోలింగ్

- జిల్లాలో 67.67శాతం పోలింగ్ నమోదు
- పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు
- అక్కడక్కడ మొరాయించిన ఈవీఎంలు
- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్, మే 13: జిల్లాలో సోమవారం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా 67.67 శాతంగా పోలింగ్ నమోదైంది. జిల్లాలో మొత్తం 4,56,309 మంది ఓటర్లు ఉండగా 3,08,804మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 2,27,208మందికి గాను 1,52,706మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో 2,29,101మంది ఓటర్లుండగా 1,56,098మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకు న్నారు. జిల్లా అధికార యంత్రాంగం పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినా అక్కడక్కడ చిన్నచిన్న సమస్యలు తలెత్తాయి. ఉదయం7 గంటలకు ప్రారంభం కావాల్సిన పోలింగ్ పలుచోట్ల సాంకేతిక సమస్యలు, సిస్టం కనెక్టివిటీ వంటి అవగాహన లోపాలు, సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడం వంటి కారణాలతో కొంతసేపు ఆలస్యం అయింది. కాగజ్‌నగర్ మండలం నజ్రూల్‌నగర్ పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో గంట పాటు పోలింగ్ ప్రక్రియకు అంతరాయం ఏర్పడగా ఎన్నికల సిబ్బంది చేరుకొని ఈవీఎంలను సరిచేసి పోలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. అలాగే రెబ్బెన మండల కేంద్రంలోని పీఎస్ నెం 275లో ఈవీఎం మొరాయించడంతో పోలింగ్ ప్రక్రియ ఆలస్యంగా కొనసాగింది. లింగాపూర్ మండలంలో 139 బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో అరగంట పాటు పోలింగ్ నిలిచి పోయింది. ఉదయం నుంచే ఓటర్లు ఓటు వేసేందుకు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఓటరు స్లిప్పులతో పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం పెద్ద సంఖ్యలో ఓట్లు వేసేందుకు వచ్చినా మధ్యాహ్నం వేళ మాత్రం కొంతమేర మందకొడిగా పోలింగ్ కొనసాగింది. తిరిగి సాయంత్రం పోలింగ్ పుంజుకుంది. బెజ్జూరు మండల కేంద్రంలోని 219పోలింగ్ బూత్‌లో భవనం పైపెచ్చులు పడటంతో విధులు నిర్వహిస్తున్న ఓపీవో మారసాయికృష్ణకు గాయాలయ్యాయి. ఆసి ఫాబాద్ జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ పోలింగ్‌బూత్‌లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ కె సురేష్‌కుమార్, న్యాయమూర్తి అనంతలక్ష్మి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి తిర్యాణి మండలంలోని పంగడిమాదర గ్రామపంచాయతీ పరిధిలోని మందగూడ పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు తన సొంత గ్రామమైన తిర్యాణి మండలం లక్ష్మీపూర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు బెజ్జూర్ మండలం రెబ్బెన గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దంపతులు కాగజ్‌నగర్ పట్టణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్పీ సురేష్‌కుమార్ నేతృ త్వంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీసు బలగాలు గట్టి బందోబస్తు చేపట్టారు. చిన్న చిన్న సంఘటనలు మినహా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.



ఆసిఫాబాద్‌లో వృద్ధురాలిని వీల్‌చైర్‌లో తీసుకువస్తున్న సభ్యులు



లింగాపూర్‌లో కొత్తగా ఓటు హక్కు రావడంతో ఓటు హక్కును వినియోగించుకున్న యువతికి సన్మానం

దశల వారి పోలింగ్ శాతం..

ఉదయం 7గంటలకే పోలింగ్ ప్రారంభం కాగా 9గంటల వరకు ఆసిఫాబాద్ జిల్లాలో 13.84 శాతం, 11గంటలకు 33.71శాతం, మధ్యాహ్నం ఒంటి గంటవరకు 51.89శాతం, మధ్యాహ్నం 3గంటల వరకు 63.33 శాతం, సాయంత్రం నాలుగు గంటల వరకు 67.67శాతంగా నమోదయింది. సాయంత్రం 4అయిన తర్వాత కూడ పలు పోలింగ్‌కేంద్రాల్లో ఓటర్లు బా రులు తీరి ఉండటంతో పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంది.

తిర్యాణి: మండలంలో చింతపల్లి బూత్‌లో ఓట్ల హడావుడి కనబడింది. మిగితా ప్రాంతాల్లో సాధారణ ఓటింగ్ సరళి కొనసాగింది. ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు తన సొంత గ్రామమైన లక్ష్మీపూర్‌లో ఓటుహక్కు వినియోగించుకోగా, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి కుటుంబ సభ్యులతో మందగూడలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎంపీ అభ్యర్థి ఆత్రంసక్కు ఆయా పోలింగ్ బూత్‌లను సందర్శించి ఓటింగ్‌సరళిని అడిగి తెలుసుకున్నారు. తిర్యాణిలో పోలింగ్ ముగిసేవరకు 88.12శాతం పోలింగ్ నమోదు అయింది.

జైనూర్: మండలకేంద్రంతోపాటు మారుమూల గ్రామాల్లో సోమవారం పోలింగ్‌ప్రశాంతంగా జరిగింది. గ్రామాల్లో వివిధ పార్టీల నాయకుల మధ్య చెదురు ముదురు వివాదం తప్ప పెద్దగా ఏమి కాలేదు. కాగా మండలంలోని లొద్దిగూడ ఆదివాసీ ఓటర్లు సుమారు పది కిలోమీటర్ల దూరాన కాలి నడకన వెళ్లి డబోలి పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎండలో పిల్లాపాపలతో మహిళలు, వృద్ధులు ఓటు వేసుకునేందుకు ఇబ్బందులు పడ్డారు.



ఓటు వేసిన కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ కె సురేష్‌కుమార్, ఎమ్మెల్యే హరీష్‌బాబు

సిర్పూర్(టి): మండలంలోని 33పోలింగ్‌కేంద్రాల్లో ఉదయం 7నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. పలు పోలింగ్‌కేంద్రాల్లో 12 గంటల తరువాత పోలింగ్‌కేంద్రాలు వెలవెలబోయాయి. సాయంత్రం 4గంటలకు పోలింగ్ ముసిగింది. మండలంలోని సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాల్లో సీఐ సాదిక్ పాషా, ఎస్సై దీకొండ రమేష్ గట్టి బందోబస్తు నిర్వహించారు. మండలంలో 61శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు.

బెజ్జూరు: మండలవ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో ఏడు గంటలకే ప్రజలు బారులు తీరారు. మండల కేంద్రంలోని 218పోలింగ్‌కేంద్రంలో ఈవీఎం మొరాయించడంతో 15 నిమిషాలు ఆలస్యంగా ఓటింగ్ ప్రారంభమైంది. మధ్యాహ్నం 12కల్లా దాదాపు అన్ని పోలింగ్‌కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ పూర్తికావచ్చింది. 218 పోలింగ్‌కేంద్రంలో 5గంటల వరకు పోలింగ్ కొనసాగింది. కాగా సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు రెబ్బెన గ్రామంలోని 234పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బెజ్జూరు ఎస్సై విక్రమ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో సుమారు 61శాతం పోలింగ్ జరిగినట్లు సమాచారం.

పెంచికలపేట: మండలంలో 12296మంది ఓటర్లు ఉండగా మండల వ్యాప్తంగా 21పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా చల్లగా ఉండడం కారణంగా ఓట్లు పోలింగ్ కేంద్రాల వద్ద 7 గంటలకు బారులు తీరారు. మధ్యాహ్నం 12 కల్లా దాదాపు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ పూర్తికావచ్చింది. ఎన్నికల ప్రకియ సాయం త్రం 4గంటల వరకు కొనసాగా సమయం దాటి వచ్చిన వారు వెనుతిరిగి వెళ్లి పోయారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంచనీయ సంగటనలు జగరగకుండా ఎస్సై కొముర య్య ఆధ్వర్యంలో భారీ బందో బస్తు ఏర్పా టు చేశారు. మండలంలో సుమారు 70 శాతం పోలింగ్ జరిగినట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

దహెగాం: మండలంలో 26078 మంది ఓటర్లు ఉండగా 43పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయమే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు మారులు తీరారు. మధ్యాహ్నం 12నుంచి ఓటింగ్ మందకొడిగా సాగింది. ఎన్నికల ప్రక్రియ సాయంత్రం 4గంటల వరకు సాగింది. పెసరికుంట గ్రామంలో 4 గంటల తరువాత వచ్చిన వారు వెను తిరిగి వెళ్లి పోయారు. దహెగాం మండల కేంద్రంలోని 267పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉదయం 7గంటల వరకు ప్రారంభించగా వీవీ ప్యాట్స్ మొరాయించింది. మొరాయిం చిన వీవీ ప్యాట్‌ను తొలగించి 11గంటల తరువాత మరో వీవీ ప్యాట్‌ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. ఇట్యాల మోడల్ పోలింగ్ కేంద్రం 254లో 86 శాతం ఓటింగ్ నమోదు అయింది.

చింతలమానేపల్లి: మండలంలో 33పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నం 1గంట నుంచి 3గంటల వరకు పోలింగ్ ప్రక్రియ మందకొడిగా సాగింది. 4గంటల తరువాత పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లను అనుమతించక పోవడంతో పలువురు వెనుతిరిగి వెళ్లి పోయారు.

లింగాపూర్: మండలంలో అధికారులు మొత్తం 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 10369 ఓట్లు ఉండగా 7720ఓట్లు పోల్ అయినట్లు అధికారులు తెలిపారు. మండల మొత్తంలో 74శాతం పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు. కంచన్‌పల్లి గ్రామంలో ఓటు వేసిన తొలి ఓటరును గ్రామస్థులు సన్మానించారు.

వాంకిడి: మండలంలో 28279 మంది ఓటర్లకు గాను 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు ప్రజలు ఓట్లు వేయడానికి బారు తీరారు. మండలకేంద్రంలో అనర్గం బోరింగ్ కేంద్రంలో ఈవీఎంలు మొరాయించడంతో 30 నిమిషాలు ఓటింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ శ్రీనివాస్, ఎస్సై సాగర్‌ల ఆధ్వర్యంలో భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు.

సిర్పూర్(యు): మండలంలో మొత్తం 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓటర్లు ఉదయం నుంచే తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి బారులుతిరారు. పాములవాడలో యువత నిర్వాహక పోలింగ్ కేంద్రంను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలిస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కెరమెరి: మండలంలో ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 1గంటల వరకు ఓటర్లు ఎక్కువగా వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలకేంద్రంలోని పోలింగ్‌కేంద్రాన్ని, కేస్లాగూడ, ధనోర, ఝరి పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ సదయ్య పరిశీలించారు. మండలంలో 23684 మంది ఓటర్లు ఉండగా 41 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. యువకులు ఉదయం వేలల్లో ఓట్లు వేసేందుకు బారులు తీరారు. అలాగే సరిహద్దు గ్రామాలైన పరందోళి, ముక్దాంగూడ, పద్మావతి, బోలాపటార్, గౌరి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా మహారాష్ట్ర ఓటర్లు తమ ఓటును వినియోగించున్నారు. వీరు గతనెల19న చంద్రాపూర్ పార్ల మెంట్ స్థానానికి సైతం తమఓటు హక్కు వినియోగించున్నారు. సుమారు 74శాతం వరకు పోలింగ్ జరిగినట్లు సమాచారం.

రెబ్బెన: మండలంలో ఎన్నికలు ప్రశాతంగా ముగిశాయి. జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ మండలంలోని ఆదర్శ మహిళా పోలింగ్ కేంద్రంతో పాటు గోలేటి టౌన్‌షిప్‌లోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. సీఐ చిట్టి, ఎస్సై చంద్రశేఖర్ గట్టి బందోబస్తు నిర్వహించారు. స్థానిక 275 పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించింది. దీంతో ఓటింగ్ ప్రక్రియ కాస్త మందకొడిగా సాగింది.

సిర్పూర్‌లో నియోజకవర్గంలో 68.14శాతం పోలింగ్

కాగజ్‌నగర్/కాగజ్‌నగర్ టౌన్: పార్లమెంటు ఎన్నికలు 68.14 శాతం నమోదు అయినట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు. సిర్పూరు నియోజకవర్గంలో ఏడు మండలాల్లో మొత్తం ఓటర్లు 2,29,101 ఉండగా, ఇందులో 1,56,017 ఓటు హక్కును వినియోగించుకున్నట్టు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దీపక్ తివారి ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 70 శాతం కాగా, ఈ సారి మాత్రం రెండు శాతం తగ్గింది.

భారీ బందోబస్తు..

కాగజ్‌నగర్ పట్టణం, మండలం పోలింగ్ ప్రక్రియకు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. సమస్యాత్మక కేంద్రాల్లో కేంద్ర బలగాలను మోహరించారు. అలాగే పోలింగ్ బూత్‌ల వద్దకు అనుమతించే విధానంపై డీఎస్పీ కరుణాకర్ ఎప్పకప్పుడు సిబ్బందిని అప్రమత్తం చేస్తూ పటిష్ఠమైన చర్యలు తీసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పిదాలను ఈసారి తలెత్తకుండా డీఎస్పీ పక్కా ప్రణాళికతో వ్యవహరించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్

ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్‌కేంద్రంలో కలెక్టర్ వెంకటేష్‌దోత్రే తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. గర్భిణులు, వృద్ధులకు ఇబ్బందులు కలగకుంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరూ కూడా ఓటు వేయడాన్ని నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఒక్క ఓటు కూడా దేశ భవిష్యత్‌ను నిర్ణయిస్తుందన్నారు. పోలింగ్‌కేంద్రాల్లో బందోబస్తు ఏర్పాటుపై పోలీసులకు సూచనలు,సలహాలు చేశారు. ఓటర్లకు ఇబ్బందికలగకుండా చూడాల న్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంవద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటింగ్ యంత్రాల్లో ఇబ్బందులు తలెత్తితేవాటి స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఆదర్శమహిళా పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్‌సరళిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.





ఆసిఫాబాద్‌లోని ఆదర్శ పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు



పోలింగ్ తీరును అడిగి తెలుసుకుంటున్న జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



కౌటాలలో క్యూలైన్లలో బారులు తీరిన ఓటర్లు



ఓటు వేసినట్లు సిరా గుర్తు చూపుతున్న కోనప్ప దంపతులు



ఓటు వేసినట్లు సిరా గుర్తు చూపుతున్న ఆత్రం సక్కు



ఓటు వేసినట్లు సిరా గుర్తు చూపుతున్న కోవ లక్ష్మి, కుటుంబ సభ్యులు



ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న ఎస్పీ సురేష్‌కుమార్

కొత్తగా ఓటు హక్కు వినియోగించుకున్న యువ ఓటర్లు











చిన్నారిని ఎత్తుకొని ఓటు వేసేందుకు వచ్చిన మహిళ, వీల్‌చైర్‌లో మహిళను తీసుకువస్తున్న వలంటీర్, కాగజ్‌నగర్‌లో దివ్యాంగుడు జాకీర్ పాషా కాలి వేలికి సిరా గుర్తు పెడుతున్న సిబ్బంది



ఓటు వేసినట్లు చూపుతున్న దివ్యాంగుడు

పెద్దపల్లిలో బీఆర్ఎస్‌దే విజయం

మందమర్రి టౌన్, మే 13 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌దే విజయమని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ తెలిపారు. సోమవారం ఆయన మందమర్రిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లోనే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పొరపాటు చేశామని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించడానికి ప్రజలు నిర్ణయానికి వచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలో పదికి పైగా సీట్లు బీఆర్ఎస్ గెలుస్తుందని సర్వేలు చెబుతున్నాయని ఆయన పేర్కొన్నారు. జె రవిందర్, వేల్పుల కిరణ్, రాంవేణు, మద్ది శంకర్, ముష్కె రాకేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి మోదీనే

మందమర్రి టౌన్, మే 13: కేంద్రంలో మూడోసారి మోదీ ప్రధాని కావడం ఖాయమని పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ గొమాసే తెలిపారు. సోమవారం పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. విలేకరులతో మాట్లాడుతూ తాను విజయం సాధించడం ఖాయమని చెప్పారు. ఈ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ దేశంలో కనుమరుగు కానుందని పేర్కొన్నారు. అభ్యర్థులను ఎవరు చూడలేదని, మోదీ పాలనతోనే బీజేపీ విజయం సాధిస్తుందని చెప్పారు. ఆయనతో పాటు బీజేపీ అనుబంధ సంఘాల నాయకులు అందుగుల శ్రీనివాస్, డీవీ దీక్షిత్‌లు, చప్పిడి నరేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జైనూరులో ఇరువర్గాల మధ్య ఘర్షణ

● ముగ్గురికి గాయాలు ● ఒకరి పరిస్థితి ఆందోళనకరం ● 144 సెక్షన్ అమలు

జైనూర్, మే 13: మండల కేంద్రంలో సోమవారం ఇరువర్గాలకు చెందిన ఇద్దరు యువకులు ఒకరినొకరు స్వల్పంగా కొట్టుకున్న సంఘటన ఘర్షణకు దారితీసింది. పూర్తి వివరాలిలా ఉన్నాయి. ఓ సామాజిక వర్గం యువకుడు రోడ్డుపై ఫోన్‌లో మాట్లాడుకుంటూ వెళ్తుండగా వెనుకవైపు నుంచి ద్విచక్ర వాహనంపై వస్తున్న ముస్లిం యువకుడు బైక్‌తో స్వల్పంగా ఢీకొట్టాడు. దీంతో ఇద్దరి మధ్య మాటామాట పెరిగి చివరికి కొట్టుకున్నారు. అనంతరం ముస్లిం యువకుడు వారి సంబంధీకులకు ఈ విషయం తెలుపగా వారు పెద్ద సంఖ్యలో యువకుడు ఉంటున్న సంజీవ్‌నగర్‌కాలనీవైపు వచ్చారు. దీంతో పరిస్థితిని గమనించి కాలనీ వాసులు దూరం వెళ్లి తల దాచుకున్నారు. దీంతో మరింత ఆగ్రహించిన ముస్లింలు కాలనీలో రాళ్లు, కర్రలు విసిరారు. అదే సమయంలో ఆటోలో ఉన్న సిర్పూర్(యు) మండలంలోని పాములవాడకు చెందిన లక్ష్మణ్‌పై దాడి చేశారు. దీంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో అతనిని జైనూరు పీహెచ్‌సీ నుంచి ఆదిలాబాద్ రిమ్స్‌కి తరలించారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన భైమత్కుల గంగారాం, నార్‌గోజే పర్శురాంలు గాయాలపాలయ్యారు. అదేవిధంగా ఘర్షణకు సంబంధించిన కవరేజికి వెళ్లిన ఇద్దరు దిన పత్రికల విలేకరుల సెల్‌ఫోన్లను ధ్వంసం చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంజయ్ నగర్ కాలనీకి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. పరిస్థితి చేయి దాటిపోతుండటంతో 144సెక్షన్ అమలు చేశారు. చివరకు ఇరువర్గాలను పోలీసులు సముదాయించి శాంతింపజేశారు. దీంతో మండలవాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయమై జైనూర్ ఎస్ఐ సందీప్ కుమార్‌ను వివరణకోరగా యువకులు క్షణికావేశంలో కొట్టుకు న్నారని, ఇందులో మతవిభేదాలు ఏమీ లేవన్నారు. అయినప్పటికీ ఘర్షణకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నామని చట్టం ముందు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదన్నారు. విచారణ కొనసాగుతుందన్నారు.



తీవ్రంగా గాయపడిన మరుస్కోల లక్ష్మణ్

బీజేపీ నాయకుల పరామర్శ..

మండలకేంద్రంలో ఇరువవు ఒకరిపై నొకరు దాడి చేసుకున్న సంఘటనను బీజేపీ రాష్ట్ర నాయకుడు కొట్నాక విజయ్‌కుమార్ ఖండించారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో బాధితులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఇరువురువర్గాలు ఘర్షణ పడుతున్న సమయంలో అధికారులు ఏం చేశారని మండిపడ్డారు. దోషులు ఎంతటి వారైన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ పార్టీ నాయకులు సందీప్‌కుమార్, కొట్నాక దౌలత్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

మందమర్రి టౌన్, మే 13 : దేశ వ్యాప్తంగా జరుగుతున్న 17వ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇండియా కూటమి విజయం ఖాయమని ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. విలేకరులతో మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్‌లో తన తనయుడు గడ్డం వంశీ విజయం సాధిస్తారని తెలిపారు. పదేండ్ల మోదీ పాలనకు వ్యతిరేకంగానే ఓటు వేశారని పేర్కొన్నారు. పదేండ్ల పాలనలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని గ్రహించారని తెలిపారు. నాయకులు గుడ్ల రమేష్, మహంత్ అర్జున్‌కుమార్, మంద తిరుమల్, సంగి సంతోష్, సదానందం, శంకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న అన్నం రమేష్ దంపతులు

తాండూర్, మే 13 : మండలంలోని ద్వారకాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న భక్తాంజనేయ ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన సింగరేణి గుత్తేదారు అన్నం రమేష్, సునీత దంపతు లు సోమవారం రూ.50 వేల విరా ళం గ్రామ ఆల య కమిటీ సభ్యు లకు అందజేశారు. ఆలయ క మిటీ నిర్వాహకు లు ఎల్లాకుల సురేష్, ఇందూరి సాంబయ్య, మాసాడి తిరుపతి, చంద్రగిరి శ్రీనివాస్, మాసాడి లక్ష్మణ్, ప్రదీప్, మల్లేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఆత్మహత్య



భీంరావు(ఫైల్)

లక్షెట్టిపేటరూరల్, మే 13 : మున్సిపాలిటీ పరిధిలోని సత్యసాయినగర్ కాలనీకి చెందిన రాథోడ్ భీంరావు (38) పురుగుల మందు తాగి సోమవారం ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. కుమరంభీం జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన భీంరావు సత్యసాయినగర్ కాలనీకి చెందిన దేవికతో కొన్నేళ్ళ క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. కొంత కాలంగా భీంరావు మద్యానికి బానిస కావడంతో కొత్తపల్లి నుంచి లక్షెట్టిపేటకు వచ్చి కూలీ పనులు చేసు కుంటూ జీవిస్తున్నారు. మద్యానికి బానిస కావడంతో తరు చూ భార్యతో గొడవలు జరుగుతున్నాయి. మూడు నెలల క్రితం భార్య దేవిక పుట్టింటికి వెళ్లింది. ఈ నెల 1న భార్యను కాపురానికి పంపాలని అత్తింటికి వెళ్లి అడగగా భార్యతో పాటు ఆమె సోదరులు జాదవ్ శివాజీ, జాదవ్ సంతోష్, జాదవ్ శ్రీనివాస్‌లు దాడి చేశారు. దీంతో మన స్తాపానికి గురైన భీంరావు ఈ నెల 12న సాయంత్రం గ్రామశివారులో పురుగుల మందు తాగి బంధువులకు సమాచారం ఇచ్చాడు. వారు లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుప త్రికి, అనంతరం మంచిర్యాలకు తరలించగా అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడి తల్లి రాథోడ్ జంగుబాయి ఫిర్యాదు మేరకు అదనపు ఎస్ఐ రామయ్య కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

మందమర్రి టౌన్, మే 13: పట్టణంలోని విద్యానగర్ 19వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ బూత్ ఇన్‌చార్జి కొట్టె కొమురయ్య, నాయకులు రాగిడి రాంరెడ్డి, రాగిడి వెంకట్‌రెడ్డి, డా.లింగయ్య, కత్తి రమేష్, వారి అనుచరులు 20 మంది సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే వివేక్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాలకు కాంగ్రెస్‌కు అండగా ఉంటుందన్నారు. తన తనయుడు వంశీ గెలుపు ఖాయమన్నారు. సొత్కు సుదర్శన్, ఉపేందర్ గౌడ్, తుంగపిండి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రంలో పెచ్చులూడిన స్లాబ్

● సిబ్బందికి గాయాలు



గాయపడిన సాయికృష్ణ

బెజ్జూరు, మే 13: మండల కేంద్రంలోని 219 పోలింగ్ కేంద్రం. ఈ పోలింగ్ కేంద్రంలో భవనంపై పెచ్చులూడి పడడంతో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి గాయాలయ్యాయి. పోలింగ్ కేంద్రంలో మారా సాయి కృష్ణ విధులు నిర్వహిస్తుండగా ఉదయం 9గంటలకు ఒక్కసారిగా భవనం పైపెచ్చులూడి పడడంతో అతని తల, భుజంపై స్వల్పగాయాలయ్యాయి. ఆదివారం రాత్రి మండలంలో ఈదురుగాలులతో కూడిన వర్షం పడడంతో భవనం పైకప్పు పూర్తిగా తడిసిపోయింది. ఈ కారణంగానే పై పెచ్చులూడి కింద పడ్డాయి. అదే సమయంలో ఇతరసిబ్బంది విధుల్లో ఉన్నప్పటికీ వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. అప్రమత్తమైన అధికారులు వెంటనే వైద్య చికిత్సలు చేయించారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ భూమేశ్వర్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. గాయాలైన సాయికృష్ణ స్థానంలో మరో అధికారిని నియ మించారు. దీంతో పోలింగ్ 20నిమిషాలు ఆలస్యంగా కొనసాగింది.

ఈవీఎంలు స్ట్రాంగ్‌రూంలకు తరలింపు

మంచిర్యాల కలెక్టరేట్, మే 13 : లోక్‌సభ ఎన్నికలు ముగియగా మంచిర్యాల నియోజకవర్గంలోని ఈవీఎంలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్ట్రాంగ్‌రూంకు తరలించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఈవీఎంలను బజార్ ఏరియా ఉన్నత పాఠశాల స్ట్రాంగ్‌రూంకు తరలించారు. చెన్నూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్ట్రాంగ్‌రూంలకు తరలించారు. కౌంటింగ్ కోసం ఈవీఎంలను ముల్కల్లలోని ఐజా ఇంజనీరింగ్ కళాశాల కౌంటింగ్ కేంద్రానికి త్వరలో తరలించనున్నట్లు అధికారులు తెలిపారు.



సిర్పూర్(యు) మండలం పాములవాడలో యువత నిర్వాహక పోలింగ్‌కేంద్రం



ఓటు వేసినట్లు చూపుతున్న రావి శ్రీనివాస్



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారి



ఓటు వేసినట్లు చూపుతున్న గుల్లపల్లి ఆనంద్ కుటుంబసభ్యులు



కాగజ్‌నగర్‌లో ఎన్నికలను పర్యవేక్షిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్







మందమర్రిలో మాట్లాడుతున్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, దండేపల్లి మామిడిపల్లిలో సెల్‌ఫోన్ కౌంటర్, దమ్మనపేట గిరిజన ఓటర్లతో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, చింతగూడెంలో ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధురాలు



వరిపేటలో నిరసన తెలుపుతున్న స్థానికులు



నెన్నెల మండలం జెండావెంకటాపూర్‌లో ఓటేసిన
మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

ప్రశాంతంగా ఎన్నికలు

మంచిర్యాల జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. పోలింగ్ సిబ్బంది మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి డిస్ట్రిబ్యూటరీ సెంటర్లకు ఈవీఎంలను తరలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు. సీపీ శ్రీనివాస్ పలు కేంద్రాలను పరిశీలించారు.



హాజీపూర్ మండలం ముల్కల్ల పోలింగ్ కేంద్రం నుంచి ఈవీఎంలను తీసుకువెళ్తున్న సిబ్బంది



భీమిని మండలంలో వాగుదాటి ఓటు వేయడానికి వెళ్తున్న గ్రామస్థులు



ఆదిల్‌పేటలో ఓటు హక్కు వినియోగించుకున్న జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి






చెన్నూరు పోలింగ్ కేంద్రం వద్ద మాట్లాడుతున్న రామగుండం సీపీ శ్రీనివాస్, నస్పూర్ సీతారాంపల్లి పోలింగ్ కేంద్రంలో మహిళల క్యూ, చెన్నూరులో ఓటు వేసేందుకు వీల్‌చైర్‌లో వస్తున్న వృద్ధురాలు, ఓటు హక్కు వినియోగించుకున్న మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే అరవిందరెడ్డి దంపతులు

కాగజ్‌నగర్‌లో మందకొడిగా పోలింగ్

- పలువురి ఓట్లు గల్లంతు
- బతికున్న నాయకుడిని చనిపోయినట్లు జాబితాలో
- బోరిగాంలో ఓటు వేయమని ఆందోళనకు దిగిన గ్రామస్థులు
- క్యాంపు5లో మొరాయించిన ఈవీఎం
- రెండు గంటల పాటు అంతరాయం



రెబ్బెనలో బారులు తీరిన ఓటర్లు

కాగజ్‌నగర్/కాగజ్‌నగర్ టౌన్, మే 13: పార్లమెంటు ఎన్నికలు కాగజ్‌నగర్ పట్టణం, మండలంలో సోమవారం ప్రశాతంగా జరిగాయి. ఎన్నికల ప్రక్రియ ఆశించిన మేర జరగలేదు మందకొడి సాగింది. ఎండ తీవ్రతకు ఓటర్లు ఇంటి పట్టునే ఉన్నారు. పట్టణంలోని పలుచోట్ల ఈవీఎంలు మొరాయించాయి. సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, సిర్పూరు కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్, టీడీపీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ గుళ్లపల్లి ఆనంద్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు.

ఆదర్శం జాకీర్ పాషా..

కాగజ్‌నగర్‌కు చెందిన దివ్యాంగుడు జాకీర్ పాషాకు చిన్నప్పటినుంచి రెండు చేతులు లేవు. ఎన్నికల్లో ప్రతి సారి తన ఓటు హక్కును వేసేందుకు వస్తారు. కాలితో ఓటేసేందుకు ఉదయం పూటనే కేంద్రానికి వచ్చారు. ఎన్నికల అధికారులు కాలుకు సిరా చుక్కను పెట్టి ఓటేసేందుకు లోనికి పంపించారు. కాలితోనే ఈవీఎంతో నొక్కి ఓటేశాడు.

ఓట్ల గల్లంతు..

ఈసారి జరిగిన ఎంపీ ఎన్నికల్లో ఓటరు జాబితాలో పలువురి ఓట్లు గల్లంతయ్యాయి. ఓటేసేందుకు వచ్చిన తర్వాత ఓటరు జాబితాలో పేరు లేదని సిబ్బంది పేర్కొనటంతో అంతా ఇంటి ముఖం పట్టారు. అలాగే పట్టణానికి చెందిన కీలక నాయకుడి ఓటరు జాబితాలో లేదు. ఈ విషయంలో వాకాబు చేస్తే చనిపోయినట్టు ఉందని తెలియటంతో ఎవరికి చెప్పకుండా ఇంటి వెళ్లారు. చనిపోయిన వారి ఓట్లు యథావిధిగా ఉంచారు. కాని బతికున్న వారికి మాత్రం చోటు కల్పించకపోవటంతో అధికారులు తీరుపై మండిపడ్డారు. ఈ విషయంపై నేరుగా కేంద్రఎన్నికల సంఘానికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధ్యులపై వెంటనే చర్యలు చేపట్టాలని పలువురు డిమాండు చేశారు.

బోరిగాంలో ఓటేయమని ఆందోళనకు దిగిన గ్రామస్థులు..

కాగజ్‌నగర్ మండలం బోరిగాంలో తాము ఓటేయమని గ్రామస్థులు ధర్నాకు దిగారు. తమ గ్రామంలో అభివృద్ధి పనులు జరుగటం లేదని ఎందుకు ఓటేయాలని ఖరాఖండిగా పేర్కొన్నారు. అధికారులు వెళ్లిపోవాలని సూచించారు. ఎమ్మెల్యే కూడా పట్టించుకోవటం లేదని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న సిర్పూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్ అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కబెట్టి ఓటేయించారు. అలాగే బజరంగ్ దళ్ సభ్యులు కూడా చేరుకున్నారు. గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

క్యాంపు5 లో మొరాయించిన ఈవీఎం

మండలంలోని నజ్రూల్‌నగర్ క్యాంపు5లో ఈవీఎం మొరాయించింది. ఉదయం 10 గంటలకు సమస్య రావటంతో అధికారులు సూచనలివ్వటంతో ఈవీఎం పని చేసేలా చేశారు. మళ్లీ అదే సమస్య రావటంతో దాదాపు రెండు గంటల పాటు ఓటేయకుండా ఓటర్లు ఉండాల్సి వచ్చింది. తప్పకుండా అందరికీ ఓటేలా అవకాశమిస్తామని హామీ ఇవ్వటంతో ఓటర్లు ఓటు వేసేందుకు ఓపికపట్టారు.



రెబ్బెన మండల కేంద్రంలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని
పరిశీలిస్తున్న ఎస్పీ సురేష్ కుమార్



ఓటరు స్లిప్‌ల కోసం వచ్చిన కాలనీ వాసులు



నాలుగు గంటలకు బంద్ చేసిన కాగజ్‌నగర్ బాలభారతి సెంటర్



క్యాంపు 5లో ఈవీఎం మోరాయించటంతో ఆరుబయటే ఉన్న ఓటర్లు



కాగజ్‌నగర్ సంజీవయ్య కాలనీలో బారులు తీరిన ఓటర్లు

నిరంతరం శ్రమించి..విద్యుత్ అందించి



రాత్రివేళ విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమైన విద్యుత్ సిబ్బంది

ఆసిఫాబాద్ రూరల్, మే 13: జిల్లా వ్యాప్తంగా ఆదివారం భారీ వర్షం కురియడంతో ఎక్కడికక్కడ చెట్లు విద్యుత్ తీగల మీద పడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సోమవారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ వాసుదేవ్ తనకింది స్థాయి సిబ్బందిని వెంటనే అప్రమత్తం చేసి విద్యుత్ పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ అకాల వర్షాలు, గాలులతో చెట్లు విద్యుత్ తీగలపై పడి 33కేవీ ఫీడర్, 11కేవీ ఫీడర్ పరిధిలో 22 స్తంభాలు, రెండు ట్రాన్స్‌ఫార్మర్‌లు నెలకొరిగాయన్నారు. 59 ఇన్సులేటర్లు దెబ్బతిన్నాయని, 6లైన్లు తెగిపడ్డాయన్నారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికలకు ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని తెలిపారు. వేగంగా విద్యుత్ పునరుద్ధరిం చడంలో సిబ్బంది ఎంతగానో శ్రమించారని వారందరిని అభినందించారు. ప్రతి సర్కిల్ పరిధిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. 24 గంటల పర్యవేక్షణ ఉంటుందని, విద్యుత్ సబంధిత సమస్యలు, ఫిర్యాదులు తెలియజేయడానికి టోల్ ఫ్రీనెం.1800 425 0028 లేదా 1912ను సంప్రదించవచ్చన్నారు.

ఈదురు గాలుల బీభత్సం



ధ్వంసమైన ఆటో

జైనూర్, మే 13: మండలకేంద్రంతోపాటు గ్రామాల్లో ఆదివారం రాత్రి ఈదురు గాలులు, వర్షం భీభత్సం సృష్టించాయి. మండలంలోని జంగాంలో విద్యుత్ స్తంభం రోడ్డు పక్కన నిలిచి ఉన్న ఆటోపై పడింది. అదే గాకుండా జంగాం పరిసరాల్లో అనేకచోట్ల విద్యుత్‌స్తంభాలు నేల కొరగడంతో సాయంత్రం నుంచి సోమవారం ఉదయం 9వరకు విద్యుత్‌అంతరాయం కలిగింది. ఇంటర్‌నెట్ పని చేయకపోవడంతో సమారం చేరవేసేందుకు ప్రజలు తీవ్రఇబ్బందులు పడ్డారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాల్లో చీకటి ఏర్పడటంతో సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. ఓటు వేసెందుకు వృద్ధులు నానా తంటాలు పడ్డారు.

రైలు నుంచి పడి ఒకరి మృతి

సిర్పూర్(టి), మే 13: మహబూబాద్ జిల్లా లాలితండా నరసింహపురం బంజార గ్రామానికి చెందిన గుగులోత్ చంద్రకాంత్(28) సిర్పూర్(టి) రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం రాత్రి నవజీవన్ రైలునుంచి పడి మృతి చెందినట్లు రైల్వే హెడ్‌కానిస్టుబుల్ సురేష్‌గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గుగులోత్ చంద్రకాంత్ మహారాష్ట్రలోని నందూర్‌బార్ పట్టణంలోని తన సోదరి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులతో కలిసి తిరిగి నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్న క్రమంలో సిర్పూర్(టి) రైల్వేస్టేషన్ సమీపలో రైలు నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి భీముడు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.





దండేపల్లిలో పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు, రామకృష్ణాపూర్‌లో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు

పోలింగ్ ప్రశాంతం



- పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు
- ఉదయం నుంచే బారులుదీరిన ఓటర్లు
- ఎండవేడితో మధ్యాహ్నం వెలవెల
- సాయంత్రం 4 తర్వాత ఓటేసేందుకు వచ్చిన ప్రజలు
- అనుమతి ఇవ్వకపోవడతో వెనుదిరిగిన ఓటర్లు
- సెల్‌ఫోన్ అనుమతి లేకపోవడంతో ఇబ్బందులు
- స్ట్రాంగ్ రూంకు తరలిన ఈవీఎంలు

67.80 శాతం పోలింగ్ నమోదు...

పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉండగా 67.80 శాతం పోలింగ్ నమో దైంది. చెన్నూరు సెగ్మెంట్‌లో 68.13 శాతం పోలింగ్ నమోదు కాగా, బెల్లంపల్లి సెగ్మెంట్‌లో 70.53 శాతం, మంచిర్యాల 59.78 శాతం పోలైంది. పెద్దపల్లి జిల్లా రామగుండంలో 61.59 శాతం, మంథని 69.90 శాతం, జగిత్యాల జిల్లా ధర్మపురి సెగ్మెంట్‌లో 73.34, పెద్దపల్లిలో 71.34 శాతం పోలింగ్ నమోదైంది. విపరీతమైన ఎండల కారణంగా ఉదయం నుంచే ఓటర్లు కేంద్రాల వద్ద బారులు తీరారు.

మంచిర్యాల, మే 13 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికలు సోమవారం జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. పలు చోట్ల ఈవీఎంలు మొరాయించినప్పటికీ ఎన్నికల అధికారులు మరమ్మతులు చేపట్టడంతో తిరిగి ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. మంచిర్యాల జిల్లాకు సంబంధించి మూడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 6 లక్షల పై చిలుకు ఓటర్లు ఉండగా మొత్తం 741 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. సమయం ముగిసే సరికి క్యూలో ఉన్న వారికి ఓట్లు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు.

ఏసీసీ: మంచిర్యాల నియోజకవర్గంలో ఉదయం నుంచే ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓట్లు వేసేందుకు బారులు తీరారు. కేంద్రాల వద్ద టెంట్లు, తాగునీరు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ఎండ తీవ్ర త ఉన్నందున పోలింగ్ మందకొడిగా సాగింది. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివే కానంద, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ కార్మెల్ కాన్వెంట్ పాఠశాలలో ఓటు వేశారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ఆర్‌బీహెచ్‌వీ పాఠశాల కేంద్రంలో కుటుంబీకులతో కలిసి ఓటు వేశారు. పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తల్లితో కలిసి జెడ్పీ బాలికల పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. జెడ్పీ బాలుర పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని రామగుండం సీపీ శ్రీనివాస్ సందర్శించి భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. సీపీ మాట్లాడుతూ ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. ఏసీపీ ప్రకాష్, పట్టణ సీఐ బన్సీలాల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.



క్యూలో నిలబడి ఓటు వేసిన కలెక్టర్

నస్పూర్: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ సోమవా రం జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో క్యూలో నిలబడి ఓటు హక్కును విని యోగించుకున్నారు. నస్పూర్ మున్సిపల్ కార్యాల యం లోని పోలింగ్ కేం ద్రం నంబరు 218కి కలెక్టర్ బదావత్ సంతోష్ చేరుకుని క్యూలో ఉండి ఓటు వేశారు. అనంతరం కేంద్రంలో జరుగుతున్న పోలింగ్‌ను, ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు.





మంచిర్యాల కలెక్టరేట్: లోక్‌సభ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగినట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. జిల్లాలో జరిగిన పోలింగ్ తీరును వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించామన్నారు.

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియా ఆరు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని భావించి 4 గంటల తరువాత పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. సమయం ముగియడంతో నిరాశగా వెనుదిరిగారు. యువత, విద్యావంతులు కొందరు నోటాకు ఓట్లు వేసినట్లు తెలిసింది. వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

రామకృష్ణాపూర్: పట్టణంలో ఆరు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దంపతులు క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ ప్రభుత్వ పాఠశాల వద్ద ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ పరిస్థితులను చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పార్టీ శ్రేణులను అడిగి తెలుసుకున్నారు. క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ ఓటు హక్కును వినియోగించుకున్నారు.. పలువురికి ఓటరు స్లిప్పులు అందలేదని వాపోయారు.

వేమనపల్లి: మండలంలో మొత్తం 22 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 14984 మంది ఓటర్లకు గాను 10809 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో 72.14 శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ రమేష్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు, మంచినీరు, తదితర సౌకర్యాలు కల్పించారు. నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

బెల్లంపల్లి: బెల్లంపల్లి నియోజకవర్గంలో 70.53 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులుతీరారు. మధ్యాహ్నం ఎండ తీవ్రతకు పలు పోలింగ్ కేంద్రాలు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో సీఐలు, ఎస్ఐలు, అదనపు బలగాలు పటిష్ట భద్రత చేపట్టారు. రామగుండం సీపీ శ్రీనివాస్ బజార్ ఏరియాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. రూరల్ సీఐ అఫ్జలొద్దీన్, పోలీ సు సిబ్బంది ఉన్నారు. పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గడ్డం వివేక్‌లు ఓటరు సరళి గురించి మాట్లాడి తెలుసుకున్నారు.

చెన్నూరు: పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల ముగియాల్సి ఉండగా ఓటర్లు క్యూలో ఉండడంతో 6 గంటల వరకు కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు ముగిసినట్లు రామగుండం సీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో పోలింగ్ సరళిని మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌లు పరిశీలించారు. చెన్నూరు నియోజకవర్గంలో 68.13 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి చంద్రకళ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గం మొత్తం 81 శాతం పోలింగ్ కాగా సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల్లో 68 శాతం నమోదైంది.

దండేపల్లి: మండలంలో 49 పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలోని 69.45 శాతం నమోదైనట్లు తహసీల్దార్ సంధ్యరాణి పేర్కొన్నారు. కొందరు వయోవృద్ధులు ఎండను సైతం లెక్క చేయకుండా కాలినడక, కుటుంబసభ్యుల సాయంతో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకొన్నారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరవెల్లి రఘునాథ్ పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. దండేపల్లి 46వ పోలింగ్ కేంద్రం వద్ద ఏజెంట్ పాసు కోసం బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

జైపూర్: మండలంలో 35 పోలింగ్ కేంద్రాలను అధికా రులు ఏర్పాటు చేశారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌లు జైపూర్‌లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ మోహన్ భారీ బందోబస్తు నిర్వహించారు.

నస్పూర్: నస్పూర్ పట్టణంలో 71 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టణంలో 69,083 మంది ఓటర్లుండగా ఇందులో 34,283 పోల్ కాగా 49.62 పోలింగ్ శాతం నమోదైంది. ఓటరు స్లిప్స్ లు అందకపోవడంతో కేంద్రాల వద్దకు వచ్చి వెనుదిరిగారు. కేంద్రంలోకి సెల్‌ఫోన్ నిరాకరణతో మరికొందరు ఓటు వేయకుండానే వెళ్ళిపోయారు. సీతారాంపల్లి 259 కేంద్రం వద్ద ఓటర్లు క్యూలో ఉన్నందున సమయం ముగిసిన అనంతరం ఓటు వేసే అవకాశం కల్పించారు.

కోటపల్లి: మండలంలోని 33 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, కుటుంబ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈవీఎంలను చెన్నూరులోని రిటర్నింగ్ కార్యాలయానికి తరలించారు.

మొరాయించిన ఈవీఎంలు

శ్రీరాంపూర్: రెండు కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించాయి. 281లో 40 నిమిషాలపాటు, 282లో 10 నిమిషాలపాటు ఓటింగ్ నిలిచిపోయింది. ఇంజనీర్లు మరమ్మతు చేసి ఓటింగ్ కొనసాగేలా చేశారు.

దండేపల్లి: కుందేళ్లపహాడ్ 41వ పోలింగ్ కేంద్రంలో వీవీ ప్యాట్ మొరాయించడంతో సుమారు గంటన్నర ఓటింగ్ ఆలస్యమైంది. నెల్కి వెంకటాపూర్ 43వ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించడంతో అరగంట ఓటింగ్ నిలిచిపోయింది. మరో ఈవీఎంను ఏర్పాటుచేశారు. రెబ్బనపల్లి 35 వ పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలు మొరాయించడంతో గంట పాటు ఆలస్యమైంది.

నస్పూర్: విలేజ్ నస్పూర్, సీసీసీ హైస్కూల్‌లో కొద్ది సేపు ఈవీఎంలు మొరాయించాయి.

కాసిపేట: పల్లంగూడలో ఈవీఎంలు మొరాయించడంతో అరగంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది.

హాజీపూర్: కర్ణమామిడిలోని 111, నంనూర్‌లోని 124, సబ్బెపల్లిలోని 106 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించాయి.

లక్షెట్టిపేటరూరల్: పాత కొమ్ముగూడెంలో ఈవీఎం సుమారు 2 గంటలపాటు మొరాయించింది.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన పంగిడి సోమారం పోలింగ్ కేంద్రాన్ని సీపీ శ్రీనివాస్ అన్నారు. అనంతరం రాపన్ పల్లి అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద రికార్డులను పరిశీలించారు. స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, జైపూర్ ఏసీపీ వెంకటే శ్వర్లు, చెన్నూరు రూరల్ సీఐ సుధాకర్, టౌన్ సీఐ రవీం దర్ తదితరులు ఉన్నారు.

మందమర్రి టౌన్: పట్టణంలోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించాయి. కార్మెల్ పాఠశాలలో మాజీ విప్ నల్లాల ఓదెలు ఓటు వేశారు. సాయంత్రం 4 గంటల తర్వాత వచ్చిన ఓటర్లను పోలీసులు తిరిగి పంపించారు. మందమర్రిలోని సింగరేణి పాఠశాల పోలింగ్ కేంద్రంలో పోలీసులతో ఓటర్లు వాగ్వాదానికి దిగారు. లోక్‌సభ ఎన్నికల్లో సింగరేణి ఉద్యో గులంతా ఏకపక్షంగా కాంగ్రెస్‌కు ఓట్లు వేశారని రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్‌ప్రసాద్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల నుంచి ఈవీఎంలను మంచిర్యాల స్ట్రాంగ్‌రూంకు తరలించారు. సీఐ శశిధర్‌రెడ్డి నేతృ త్వంలో ఈవీఎంలను స్ట్రాంగ్‌రూంకు తరలించారు.



రాజారాం పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

ఓటేసిన రాజారాం గ్రామస్థులు

కోటపల్లి: మండలంలోని రాజారాం గ్రామస్థులు సోమవారం ఎట్టకేలకు ఓట్లు వేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఓట్లు వేయమని 20 రోజుల క్రితం గ్రామస్థులు తీర్మానించిన విషయం తెలిసిందే. దీంతో పలు దఫాలుగా అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్థులతో చర్చలు జరిపారు. రెండు రోజుల క్రితం అదనపు కలెక్టర్ మోతిలాల్‌తో పాటు జిల్లాస్థాయి అధికారులు సమావేశం ఏర్పాటు చేసి ఓటు హక్కు కీలక మని ఓటేసి సమస్యలు పరిష్కరించుకుందామని సూచించడంతో పోల్ చిట్టీలు తీసుకున్నారు. ఓటు వేస్తారా లేదా అనే అనుమానం అధికారుల్లో ఉండగా ఉదయం 7 గంటల నుంచే గ్రామస్థులు పోలింగ్ కేంద్రానికి చేరుకుని బారులు తీరారు. గ్రామంలో 864 మంది ఓటర్లు ఉండగా 634 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

తాండూర్: మండలంలో మొత్తం 27209 మంది ఓటర్లకుగాను 18797 మంది ఓట్లు వేశారు. మండలంలో 69.08 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. సీఐ కుమారస్వామి ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించారు. వృద్ధులు, దివ్యాంగులను పోలీసులు పోలింగ్ కేంద్రంలోకి తీసుకువెళ్లారు.

కాసిపేట: కోమటిచేను పంచాయతీ పరిధిలోని వరిపేట 33వ పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక పంచాయతీ కావాలని నిరసన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రత్యేక పంచాయతీగా ఏర్పా టు చేస్తామని హామీ ఇచ్చిన అధికారులు ఇప్పటి వరకు దాని ఊసెత్త లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికలను బహిష్కరించడం వల్ల ప్రత్యేక పంచాయతీ ఏర్పడదని, పంచాయతీ ఏర్పాటుకు సహాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. మోడల్ ఓటింగ్ కేంద్రంగా ఏర్పాటు చేసిన 30వ పోలింగ్ కేంద్రం సోమగూడెం(కే), మహిళ పోలింగ్ కేంద్రం దేవాపూర్ 13వ పోలింగ్ కేంద్రం డీపీవీ పాఠశాలను అందంగా ముస్తాబు చేశారు.

భీమిని: మండలంలో 15 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. 8522 మందికిగాను 6775 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిర్పూర్ నియోజకవర్గ పరిధిలోని చిన్నతిమ్మాపూర్ గ్రామపరిధి తంగళ్లపల్లిలో పోలింగ్ కేంద్రం లేకపోవడంతో 300 మంది ఓటర్లు ఎర్ర వాగు దాటి 3 కిమీలు నడిచి చిన్నతిమ్మాపూర్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నెన్నెల: మండలంలో 74.92 శాతం పోలింగ్ నమోదైంది. మూడు క్లస్టర్లలో 18 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కుటుంబ సభ్యులతో కలిసి జెండావెంకటాపూర్‌లో ఓటు వేశారు.

హాజీపూర్: మండలంలో 70 శాతం పోలింగ్ నమోదైన ట్లు సెక్టార్ అధికారి శంకర్ తెలిపారు. ముల్కల్ల, గుడిపేటలోని పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావులు సందర్శించారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.

భీమారం: మండల వ్యాప్తంగా 12,864 ఓట్లు ఉండగా 8949 ఓట్లు పోలు కాగా 69.5 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

మందమర్రిరూరల్: మండలంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయమే ప్రజలు క్యూ కట్టారు. జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీఓదెలు ఆదిల్‌పేట గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

జన్నారం: మండలంలో 43,335 మంది ఓటర్లకు గాను 54 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఎస్ఐ రాజవర్ధన్, అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

లక్షెట్టిపేటరూరల్: మున్సిపాలిటీ, మండల పరిధిలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎండ తీవ్రతతో కొందరు సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు వచ్చి సమయం ముగిసిపోవడంతో వెనుదిరిగి వెళ్లిపోయారు. అధికారులు మరమ్మతు చేయడంతో ఓటింగ్ కొనసాగింది. 66.72 పోలింగ్ శాతం నమో దైనట్లు తహసీల్దార్ రాఘవేంద్రరావు తెలిపారు. సీఐ అల్లం నరేందర్, ఎస్ఐ చంద్రకుమార్ బందోబస్తు నిర్వహించారు.



బెల్లంపల్లిలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న రామగుండం సీపీ శ్రీనివాస్



నీల్వాయి పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు



చెన్నూరు పోలింగ్ కేంద్రం వద్ద ...



ఇందారం పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు



శ్రీరాంపూర్‌లో ఓట్లు వేయడానికి బారులు తీరిన ఓటర్లు



చిన్నారులను ఎత్తుకొని ఓటువేసేందుకు వస్తున్న మహిళలు



మంచిర్యాలలో ఓటు హక్కు వినియోగించుకున్న చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేకానంద, ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, సురేఖ, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, కుటుంబ సభ్యులు, తల్లితో కలిసి ఓటు వేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ గొమాసే, గోదావరిఖనిలో ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ దంపతులు